# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 01 ఆగస్టు 2023


## విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారుల తనిఖీలు

### 3 టిప్పర్లు సీజ్



మైదుకూరు జులై 31, ప్రభాతవార్త

నెల్లూరు -ప్రొద్దుటూరు జాతీయ రహదారిలో సోమవారం మైదుకూరు సమీపాన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా బద్వేల్ వైపు నుండి వచ్చిన 3టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదుచేసినట్లు తెలిపారు.ఈ టిప్పర్లు జి.వి సత్రం నుండి ప్రొద్దుటూరుకు గ్రావులతో అధిక బరువుతో వెళు న్నట్లు తెలిపారు. ఈ తనిఖిలల్లో విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి బాలగంగాధర్ రెడ్డి, విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితరులున్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై పీలేరులో భారీ ర్యాలీ



పీలేరు, జూలై 31 ప్రభాతవార్తః

విద్యుత్ సంస్థల్లోని అన్ని తరగతుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏపీ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు జేఏసీ వెల్లడించింది. ఈమేరకు జేఏసీ ఛైర్మన్ చంద్రశేఖర్, సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి పిలుపు మేరకు పీఆర్సీ-2022తో సహా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 16 నెలలు విద్యుత్ సంస్థ యాజమాన్యాలకు పలుమార్లు విన్నవించుకన్నా ఫలితం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. 31వ తేదీ స్వాతంత్ర్య సమరయోధులు విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. నాణ్యమైన విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ట్రాన్సుకో పీలేరు డివిజన్ జేఏసీ ఛైర్మన్ దేవరాజులు డిమాండు చేశారు. పట్టణంలో విద్యుత్ ఉద్యోగులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో ర్యాలీ చేశారు. పెండింగ్ డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండు చేశారు. ఈర్యాలీలో విద్యుత్ అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన వాహనాలతో వాయు కాలుష్యం ..!

## పట్టించుకోని అధికార యంత్రాంగం..!!

రాయచోటి, జూలై 31 ప్రభాతవార్త :

రాయచోటి పట్టణంలో కాలం చెల్లిన వాహనాలతో ప్రస్తుతం వాయు కాలుష్యం తీవ్రంగా పెరుగుతుంది రోజు రోజుకి వాతా వరణంలో వస్తున్న మార్పులు మరింత తీవ్ర రూపం దాల్చుతు న్నాయి దీంతో కొత్త కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి వాయు కాలుష్యం తగ్గించడానికి ప్రభుత్వం ఆ దిశలో చర్యలు చేపట్టడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. వాయు కాలుష్యానికి ముఖ్య కారణం వాహనాల నుంచి వచ్చే ఉద్గారాలు, పరిశ్రమల నుంచి విడుదలయ్యే వాయువులు, పర్యావరణానికి భారీ మొ త్తంలో హాని చేస్తున్నాయి. వాహనాల నుంచి విడుదలయ్యే ఉద్గా రాల వల్ల అల్జీమర్స్ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఎందుకంటే పరిస రగాలిలో విషపూరిత పదార్థాల ప్రాబల్యం ప్రపంచ వ్యాప్తంగా పెరగడమే ఇందుకు కారణం అని తెలుస్తుంది. కాలం చెల్లిన వాహనాలు అధికం కావడంతో అవి వెదజల్లే పొగతో వాయు కాలు ష్యం పెరిగి పట్టణం ప్రజలకు పలు రకాల వ్యాధులు ఇబ్బందులు వస్తున్నాయి ప్రతినిత్యం సుండపల్లె రామాపురం లక్కిరెడ్డిపల్లె చిన్నమండెం సంబేపల్లి గాలివీడు మండలాల నుంచి భారీ సంఖ్య లోనే రాయచోటి పట్టణానికి పలు రకాల వాహనాలు వస్తున్నాయి వచ్చే వాహనాల్లో చాలావరకు పాతవి కావడం దాంతో ఆ వాహ నాల నుంచి వెలువడే పొగ అధికంగా ఉండడంతో పట్టణం వాతా వరణ కాలుష్యంలో చిక్కుకుంటుంది ఈ కాలుష్య నివారణకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది దుమ్ము ధూళితో కాలుష్యం రోజు రోజుకు పెరుగుతుంది వీటి నుంచి బయటపడడానికి ముఖానికి మాస్కులు చున్నీలు రుమాళ్ళు కట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడు తున్నది ఆయా వాయు కారకాల నుంచి అవికాస్త ఉపశమనం కలిగిస్తాయి

**ఇంట్లో కాలుష్యం ఉంటే ఎలా :**

మనం వాడే కొన్ని వస్తువుల వల్ల గృహాల్లోని గాలి కలుషితం అవుతుంది ఇంట్లోని కాలుష్యం బయట దాని కంటే ప్రమాదకరం రోజు వాడే పదార్థాలు వస్తువులు నిత్య అలవాట్లు వల్ల కాలుష్య కారకాలు విడుదలవుతున్నాయి రంగులు వంటగ్యాస్ పెంపుడు జంతువుల వల్ల వచ్చే అలర్జీలు ఇంట్లోని కార్పెట్లు ప్లాస్టిక్ వస్తువులు ఉంటే కాలుష్యాన్ని కలిగిస్తాయి ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగ రాల్లో మన దేశానికి చెందిన 14 ఉన్నాయి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది లక్షలాది మంది మృతి చెందుతున్నారు కాలుష్యం వల్ల శరీరం లోని చాలా భాగాలు దెబ్బతింటాయి ముఖ్యం గా ఊపిరితిత్తులు పని తీరుపై ప్రభావం పడు తుంది ఫలితంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ అస్త మా వంటి రుగ్మతలు వస్తాయి వాతావరణ కాలుష్యం కారకాలను నియంత్రించడం ఒక్కరి వల్ల అయ్యే పని కాదు అయితే ఇంట్లో ఉన్న కాలుష్యకరకాలను నియంత్రించుకోవడం మన కు సాధ్యమే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే బయటపడవచ్చు కొత్తగా చేసుకున్న అలవాట్లతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయి గతంలో ప్లాస్టిక్ వాడకం లేదు ఇప్పుడు అది లేనిదే రోజు గడవదు రంగులు కార్పెట్లు ఇలా కొన్ని వస్తువులు ఇటీవలే జీవన పద్ధతులు ఇంట్లోకి చేరాయి వీటిని దూరంగా ఉంచితే కాలుష్యం నుంచి దూరంగా ఉన్నట్లే అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**పచ్చదనానికి అలవాటు పడాలి :**

వాతావరణం ఇంట్లోనే కాలుష్యాన్ని తగ్గించే వాటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది మొక్కలు, స్వచ్ఛమైన గాలిని ఆక్సిజన్ ను అందిస్తాయి అవి ఇంట్లో ఉంటే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది కుండీలలో పెంచే చిన్న చిన్న మొక్కలు ఇంటి లోపల పెంచు కోవాలి దీని వల్ల ఇంటికి పచ్చదనం ఆరోగ్యం రెండు సమకూరు తాయి ఇంట్లోకి గాలి వెలుతురు సరిగ్గా వచ్చేలా చూడడం వల్ల చాలా ఇబ్బందులు తగ్గుతాయి దీనివల్ల నివాసాల్లోని చెడువాసన చక్కగా బయటకు వెళ్తుంది లోపల ఉన్న దుమ్ము కలిగించే కారకాలు గాలి లోపలికి బాగా రావడంతో బయటికి వెళ్లిపోతాయి ఇంట్లోకి వచ్చే సూర్యకిరణాలు సూక్ష్మజీవులను సంహరిస్తాయి వెంటిలేషన్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి పెంపుడు జంతు వుల వెంట్రుకల్లో దుమ్ము ధూళి కణాలు చేరతాయి వాటిని వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేసేటప్పుడు ఆయా కారకాలు ఇం ట్లోని వాతావరణంల చేరి వ్యాధులను కలిగిస్తాయి చిన్నపిల్లలు వీటిపై తిరిగితే వారి ఆరోగ్యం పై ప్రభావం చూపుతాయి ఆధునిక జీవనశైలితో ప్లాస్టిక్ ఇంట్లో భాగమైపోయింది వీటి నుంచి వెలవడు ఉత్పన్నాలు కాలుష్యాన్ని కలిగిస్తాయి అందువల్ల ప్లాస్టిక్ వాడకని తగ్గించాలి.

**ధూమపానం నిషిద్ధం :**

ఇంట్లో పొగ తాగడం వారికే కాకుండా మిగిలిన వారందరికీ హానికరం ఈ విషయం అందరికీ తెలిసిన కొందరు పట్టించుకో రు బయట తాగడం కన్నా ఇంట్లో ధూమపానం వల్ల ఎక్కువగా నష్టాలు ఉన్నాయి. పొగలోపలే ఉండిపోవడంతో మళ్లీమళ్లీ పీల్చ వలసి వస్తుంది దీనివల్ల ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతా యని వైద్యులు చెబుతున్నారు. అలాగే ఇంట్లో మంచి సువాసన రావడానికి వెలిగించే సుగంధ పుల్లలు వల్ల కాలుష్య కారకాల విడు దలవుతాయి అవి వెదజల్లే పొగలో వివిధ రసాయనాలు ఉంటాయ ని వైద్య అధికారులు చెబుతున్నారు, వీటివల్ల శ్వాస చర్మ సమస్యలు వస్తాయి అందుకే ఇంట్లోకి గాలి వెలుతురు బాగా వచ్చే విధంగా చూసుకోవాలి ఆధునిక పోకడలను తగ్గించుకుంటే అం తర కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని మేధావులు అభిప్రాయ పడుతున్నారు

# నిధుల మళ్ళింపై సర్పంచ్‌ల ఆగ్రహం

### త్వరలో సి.ఎం. జగన్ ఇంటిని ముట్టడిస్తాం

### ఆగస్టు 2వ తేదీన ఛలో ఢిల్లీ - మహా ధర్నాలో సర్పంచుల వెల్లడి

### ఎపి పంచాయతీరాజ్ వ్యవస్థాపక చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్



కార్పొరేషన్, జూలై 30 ప్రభాతవార్త :

కేంద్రప్రభుత్వం ఇచ్చిన సర్పంచుల నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నదని ఎపి పంచాయతీరాజ్ వ్యవస్థాపక చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా వస్తు న్న ఇంటి పన్నులు, నీటి పన్నులను జగన్ సర్కార్ వాడు కుంటుందని ధ్వజమెత్తారు. గ్రామాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సోమవారం కడప జి ల్లా కలెక్టరేట్ ఎదుట సర్పంచులు మహాధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి, కాంగ్రె స్, బిజెపి, జనసేన, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘ నా యకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేం ద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు ధర్నాలో నిరసనలు చేపట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుకూడా లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేశార న్నారు. నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోగా, కేంద్రం ఇచ్చే నిధులను పక్కదారి పట్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను పట్టించుకోకుండా ఉంటే సరిపడ నిధులను విడుదల చేయకుంటే. తాడేప ల్లెలోని సి.యం. జగన్ ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఆగస్టు 2వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. జగ న్ సర్కార్ వైఖరికి వ్యతిరేకంగా ఢిల్లీలో పోరాడతామన్నారు. ఈ విషయంపై అవసరమైతే కేంద్ర ప్రభుత్వాని కూడా కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు మునిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, అమీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, జనసేన, వామపక్ష పార్టీలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రొద్దుటూరులో స్నేహితుని ఇంటిలోనే

# శవాన్ని పూడ్చిన దారుణ ఘటన

### - స్నేహితుడి తల్లి కుమారునిపై ఫిర్యాదు చేయడంలో వెలుగులోకి



ప్రొద్దుటూరు క్రైం, జులై 31, ప్రభాతవార్త:

స్నేహితుడని నమ్మి ఇంటికి వస్తే అతన్ని ఇంటిలోనే పూడ్చిపెట్టిన దారుణ సంఘటన ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఈశ్వర్‌రెడ్డినగర్‌లో సోమవారం వెలుగులోకి రావ డం కలకలం రేపింది. బాధిత బంధువులు సమాచారం మేర కు ప్రొద్దుటూరు పట్టణం బొల్లవరం ప్రాంతంలో ఎల్లబోయి న సతీష్ (43) భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపో యాడు. గత నెల 19వ తేదీ జరిగిన సంఘటనతో భార్య కూడా పుట్టింటికి వెళ్లిపోయింది. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న సతీష్ బాదుగకు వెళ్లాడేమో అని కుటుంబ సభ్యులు కూడా పట్టించుకోలేదు. సతీష్ గురించి వారి తల్లి ఆరా తీయడంతో కుటుంబ సభ్యులు త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. సీఐ ఓ హత్య కేసులో బిజీగా ఉన్నాడని సిబ్బంది కేసు తీసుకోకుండా సీఐ లేడంటూ వెనక్కి పం పారు. సోమవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఈశ్వ ర్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న ఉమ్మడిశెట్టి లక్ష్మీదేవి అనే మహిళ వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు వచ్చి తన కుమారుడు కిశోర్ ఎవరినో చంపి ఇంటిలోనే పూడ్చి పెట్టాడంటూ ఫిర్యా దు చేసింది. పోలీసులు లక్ష్మీదేవి ఇంటికి వెళ్లారు. కిశోర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తన స్నేహితుడు సతీష్, తాను మద్యం సేవిస్తుండగా చనిపోయాడని ఎక్కడ తనపైకి వస్తుందో అని ఇంటిలోనే పూడ్చి పెట్టానని చెప్పడం జరిగింది. వన్‌టౌన్ సీఐ రాజారెడ్డి, టుటౌన్ సీఐ ఇబ్రహీం పూడ్చిన ఇంటిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యులతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఈశ్వరం రెడ్డినగర్ వాసులు ఆ ఇంటి చుట్టు పక్కల నివాసం ఉంటున్న వారు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల శవాన్ని పూడ్చి పెట్టారని విషయం తెలియడంతో ప్రజలు పెద్దఎత్తున ప్రజలు గుమ్మిగూడారు. కిశోర్ ఇంటిలో ప్రధాన ద్వారం వద్ద బండలను తొలగించి సతీష్‌ను ఇసుకలో పూడ్చిపెట్టారు. పైన మట్టి వేసి ఎర్రమట్టిని తీసుకొని సమాధిగా చేసి దానిపై మరలా ఇసుక వేసి ప్రతీ రోజు కిశోర్ మట్టికి నీలున్న పట్టి తడుపుతూ వాసన బయటికి రాకుండా చేశాడు. సాధారణంగా చనిపోయిన వ్యక్తిని పూడ్చి పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని బాధిత బంధువులు ప్రశ్నిస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు శరీరంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. కిశోర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న హతుడు సతీష్ కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

# తిప్పను త్రవ్వి చదును చేసి కబ్జా..

- ◈ కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలం కబ్జా
- ◈ చెన్నంపల్లె, సి.కొత్తపల్లె మధ్యన ఉన్న ప్రభుత్వ స్థలం
- ◈ అధికారులు అనుమతులిచ్చారంటూ నిర్మాణాలు
- ◈ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు బ్రిక్స్ ఏర్పాటు చేస్తూ బూచి చూపుతున్న కబ్జాదారులు
- ◈ బ్రిక్స్ నిర్మాణాలు జరగకపోయినా వేగంగా నిర్మాణాలు
- ◈ కబ్జాలలో భాగమే అంటున్న పలువురు



తిప్పను త్రవ్వి చదును చేస్తున్న దృశ్యం.

బద్వేలు, జూలై 31 ప్రభాతవార్త :

బద్వేలులో కబ్జా చేసేందుకే ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయని అన్వేషణ చేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఏదో ఒక కారణం చూప డం, ప్రభుత్వ స్థలంపై కన్నేయడం, కబ్జా చేసి కోట్ల రూపాయలకు విక్రయాలు జరపడం ఆనవాయితీగా మారింది. అలాంటిదే పట్ట ణంలోని చెన్నంపల్లె, సి.కొత్తపల్లె మధ్య ఉన్న 70 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొంత మంది పథకం పన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే నిర్మాణాలు కూడా చేపట్టారు. పక్కనే ఉన్న కొండ తిప్పను చదును చేసి వేగంగా నిర్మాణాలు చేపడుతూ ఎవరైనా అడి గితే మాత్రం అధికారులు అనుమతిచ్చినట్లుగా చెబుతున్నారు. జగన న్న కాలనీ కోసం నిర్మించే ఇళ్లకు బ్రిక్స్ ఏర్పాటు చేసేందుకు ఇక్కడ అనుమతి పొందామని, అందుకే కబ్జా చేశామని బయట ప్రచారం సాగిస్తున్నారు. ఈ మధ్య కాలంలో నోబుల్ స్కూల్ దాటిన తరు వాత కమలమ్మ నగర్ దగ్గర ఎఫ్‌సిఐ గోడౌన్, అంబేద్కర్ భవనం నిర్మాణాలు జరగడంతో వాటి విలువ ఎక్కువ కావడంతో వాటి పక్కనే వెనుక భాగంలో ఉన్న తిప్పను చదును చేసి సిమెంట్ బ్రిక్స్ ఏర్పాటు చేస్తున్నామని బూచి చూపించి ఇప్పటికే నిర్మాణాలు చేప ట్టారు. సిమెంట్ బ్రిక్స్‌కు సంబంధించిన ఆనవాళ్ళు లేకపోయినా కబ్జాదారులు మాత్రం నిర్మాణాలు చేపట్టి అక్కడక్కడా రూములు నిర్మించుకొని 70 సెంట్లు స్థలం ఆక్రమణకు శ్రీకారం చుట్టారు. జగ నన్న కాలనీకి సంబంధించిన బ్రిక్స్ కోసం అనుమతి తీసుకువచ్చా మని చెబుతూ ఆ పరిసర ప్రాంతాలలో అంతా ఉన్న ప్రభుత్వ స్థలా న్ని చదును చేస్తున్నారు. ఇలా ఏదో ఒక అనుమతులు తెచ్చుకొని ప్రజల అవసరాలకు పనికొస్తారో లేదో తెలియదు కానీ వాటి మా టున ఇలాంటి కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్ర మణకు గురవుతూనే ఉన్నాయి. ఒకవేళ అధికారులు బ్రిక్స్ కోసం అనుమతి ఇస్తే బ్రిక్స్ పూర్తయిన తరువాత కాలనీ పూర్తయ్యాక అక్క డి నుండి ఆ నిర్మాణం చేపట్టే వారు వెళ్ళిపోతారనుకుంటే పొరపాటే. వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో బ్రిక్స్ పంపిణీ పూర్తయ్యే లోపల మొత్తం కబ్జా చేసి అధికారులకే మాయ మాటలు చెప్పి ఏకం గా వాటిలో క్రయ విక్రయాలు జరిపే పరిస్థితి లేకపోలేదు. ఇటు వంటి సమయంలో జగనన్న కాలనీ ఏర్పాటుచేసే పరిధిలోనే బ్రిక్స్ కోసం స్థలం కేటాయించి పనులు జరుగుతున్నాయి. కానీ ఇక్కడ మాత్రం జగనన్న కాలనీకి 200 మీటర్ల అవతల, తెలుగు గంగ కాలనీ ప్రక్కనే బ్రిక్స్ నిర్మాణం చాటున వేగంగా కబ్జాలు జరుగు తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పేదవాడు ఒక సెంటు ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురిచేస్తే పరుగులు పెట్టి బోర్డులు నాటడం, వారిపై హుకూం జారీ చేస్తారు. ఇలాంటి బడా బాబులు ఎకరాల కొద్దీ కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే మాత్రం పట్టించుకోరు. ఇప్పటికే బద్వేలులో ప్రభుత్వ స్థ లాలన్నీ కబ్జాకు గురయ్యాయి.కోట్ల రూపాయల స్థలాలు కబ్జాదారు ల కబంద హస్తాలలో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### తహశీల్దారు ధనుంజయ



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు ధనుంజయలు

పీలేరు, జూలై 31 ప్రభాతవార్తః

మండలంలోని బోడుమల్లువారిపల్లె ఎస్సీ కాలనీలో సోమవారం జరిగిన సివిల్‌రైట్స్‌డే కార్యక్రమంలో తహ శీల్దారు ధనుంజయలు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలపై స్పందిం చాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలు సుకోవాలన్నారు, అవి సక్రమంగా అందేలా చూడాలన్నారు. కుల దవీకరణపత్రాల జారీలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, పీసా చట్టం అమలు జరుగుతుందా? లేదా? ఎంతమందికి చట్టంపై అవగాహన ఉంది అనే అంశాలను అధికారులు తెలుసుకున్నా రు. ఈసందర్భంగా మాలమహానాడు, ఎమ్మార్పీయస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో 41 నోటీసులు ఇచ్చి నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. ఇటీవల బోడుమల్లువారిపల్లె ఎస్సీ కాలనీలో సత్యనారా యణపై అగ్రవర్ణాలు దాడిచేయడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడం డీఎస్పీ విచారణ చేపట్టారు. కానీ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నిందితులపై 307 సెక్షన్ కూడా నమోదు చేయాలని తహశీల్దారు ద్వారా పోలీసులకు తెలి పారు. దాడి జరిగి ఇన్ని రోజులైనా రెవెన్యూశాఖ అధికారు లు బాధితులను పరామర్శించ లేదని అసహనం వ్యక్తం చేశారు. స్మశాన వాటికకు వెంటనే స్థలాన్ని మంజూరు చే యాలని కోరారు. ఈకార్యక్రమంలో సర ్పంచి, ఎంపీడీఓ, ఈ ఓపీఆర్డీ ఏపీఎం పీలేరు ఎస్సీ 2 హౌసింగ్ ఏఈ వీఆర్ఓ ఎస్సీ, నాయకులు తుమ్మల ధరణ్‌కుమార్, నగిరిమడుగు సుభాష్, మల్లికార్జున, సుధాకర్‌బాబు, తిమ్మయ్య, భాను ప్ర కాష్, ద్వారక, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.






# సాగు నీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా, టీడీపీలు

### - డా.నర్రెడ్డి తులసిరెడ్డి



కడప వైద్యవిభాగం, జులై 31, ప్రభాతవార్త:

రాష్ట్రానికి సాగునీటి రంగం గుండె కాయ లాంటిదని ఈ రంగాన్ని వైకాపా, టీడీపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా సెల్ ఛైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు డా.నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజ మెత్తారు. సోమవారం కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సాగు నీటి ప్రాజెక్టులపై తులసిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సంద ర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చేవని మొత్తం వార్షిక బడ్జెట్‌లో 15 శాతం నిధులు సాగునీటి రంగానికి కేటాయించిందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీశైలం రిజర్వాయర్, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీ, ధవలేశ్వరం బ్యారేజీలు నిర్మించ బడ్డాయని తద్వారా ఏపీ అన్నపూర్ణగా పేరుగాంచిం దన్నారు. తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనివా, వెలుగొండ, పులిచింతల ప్రాజెక్టులలో సింహభాగం హక్కులు కాంగ్రెస్ పాలనలో పూర్తయ్యాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు 32 శాతం, అనుమతులు 90 శాతం కాంగ్రెస్ హయాంలో అయ్యాయన్నారు. తెలుగు తల్లి జలహారం పేరుతో ప్రాజెక్టును సందర్శించే అర్హత చంద్ర బాబుకు లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర నాయకులు నజీర్ అహ్మద్, సత్తార్, బొజ్జా తిరుమలేష్, ప్రసాద్ గౌడ్, కోటపాటి లక్ష్మయ్య, అలీఖాన్, ఆరీఫుల్లా, జిల్లా నాయకులు మధురెడ్డి, మామిళ్ల బాబు, పుల్లయ్య, సుబ్బరాయుడు, ఉత్తన్న, అమర్ పాల్గొన్నారు.

# జనం బాగుండాలంటే జగన్ను సాగనంపాలి

### రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ

### కార్యక్రమంలో మాజీ రమేష్‌కుమార్ రెడ్డి


వార్త IVవ పేజీలో

## ఉచిత ప్రవేశ రుసుముతో మున్సిపల్ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు ఆమోదం




ప్రొద్దుటూరు జులై 31, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో అక్టోబర్ లో ఏర్పాటు చేయబోతున్న మున్సిపల్ ఎగ్జిబిషన్ కు ఉచిత ప్రవేశ రుసుముతో మున్సిపల్ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సోమవారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తయారు చేసిన అజెండాలో 25 అంశాలను, టేబుల్ అజెండాలో నాలుగు అంశాలను పొందు పరిచారు. సాధారణ అజెండాలో పొందుపరిచిన వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, కారుణ్య నియామకాలు తదితర 25 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరిక మేరకు ఎగ్జిబిషన్‌కు ప్రవేశ రుసుము లేకుండా మున్సిపల్ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి పాలకమండలి సభ్యులు అధికారం చేపట్టిన నాటి నుండి ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులకు సబ్బులు దుస్తులు చెప్పులు కొబ్బరి నూనెఅందిస్తున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. కౌన్సిలర్ పిట్టా బాలాజీ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నా ప్రతిపక్ష టిడిపి నాయకుల కళ్ళకు కనపడకపోవడం దురదృష్టకరమన్నారు. కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ తన 32వ వార్డు పరిధిలోని గాంధీ పార్కును ఎమ్మెల్యే రాచమల్లు ఆదేశాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలు పొందేలా కృషిచేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మున్సిపల్ పాలకమండలి సభ్యులకు, వైస్ చైర్మన్ పాత కోట బంగారు రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి మాట్లాడుతూ తన వార్డు పరిధి విశాలంగా ఉండడంతో పాశుద్ధ్య కార్మికుల కొరత ఉందని వెంటనే పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని పాలకమండలి దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్లు జిలాని భాష ఎం.వి. సుబ్బారెడ్డి ఇర్ఫాన్ భాష పాలకమండలి దృష్టికి తెచ్చారు స్పందించిన కమిషనర్ రమణయ్య వార్డు సభ్యులు దేవుడెచ్చిన సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల మహా ధర్నా..

కడప వైద్యవిభాగం, జులై 31, ప్రభాతవార్త:



కడప జిల్లా సర్పంచులు మహాధర్నా నిర్వహించారు. పంచాయతీ రాజ్ నిధులను దారి మళ్లించి ఆ వ్యవస్థను నాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వంపైన నిరసన తెలిపారు. సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా నాయకులతో కలిసి మహా ధర్నా లో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నభికోట శ్రీనివాసులు, సర్పంచులు పాల్గొన్నారు.

## జగనన్న హామీల అమలుకై దశల వారీ ఆందోళనలు

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



రాష్ట్ర సీఎం జగన్ ఇచ్చిన హామీల అమలుకై ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) దశల వారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్ సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి, విజయ్ స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో రూ.40వేలకు పైగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా (ఆప్కాస్) 10 వేలకు పైగా సీపీఎస్ ఉద్యోగులు 2వేల మంది క్లాప్ డ్రైవర్లుగా పని చేస్తున్నారని వారందరూ పట్టణాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, మంచినీటి నిర్వహణ, వీధిలైట్లు, పార్కులు, టౌన్ ప్లానింగ్ సేవల ద్వారా రాష్ట్రంలోని 40 శాతం జనాభాకు వెలకట్టలేని సేవలం దిస్తున్నామని పాలకులు మారుతున్నారు తప్ప మా సమస్యలు పరిష్కా రం కావడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయాల ముట్టడి చేసి ఆగస్టు 7న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి ఆర్యక్రమాలు నిర్వహిస్తున్నామని అప్పటికి ప్రభుత్వ సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 15 తరువాత రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె చేపట్టాలల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రిం చారు. కార్యక్రమంలో మున్సి పల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న, కోశాధికారి శివన్న, ఏపీ నాయకుడు నరేంద్ర, రాజు, దివాకర్ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో రోడ్లకు మహర్ధశ

కలికిరి, జులై 31, ప్రభాతవార్త:



రాజంపేట పార్లమెంటు సభ్యుడు వెంకటరెడ్డి చొరవతో ఎట్టకేలకు గ్రామీణ ప్రాంత రోడ్లకు మోక్షం లభించింది. మండలంలోని ముర్రేవాండ్లపల్లెలో గత కొన్ని దశాబ్దాలుగా గ్రామంలోని రోడ్లు గుంతలమయమై వర్షం నీరు నిలుస్తూ దుర్గంధ భరితంగా ఉండేది. అంతే కాకుండా గ్రామంలో రాజకీయ పార్టీల వర్గవిబేధాలతో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనా పనులు జరగక నిధులు వెనక్కి వెళ్లేవి. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వంలో తమ గ్రామానికి సిమెంటు రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఎంపీ సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరైన పనులు ప్రారంభంలో రాజకీయ పార్టీల నాయకులు అడ్డు తగలడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ఎంపీడీవో గంగయ్య గ్రామానికి వెళ్లి స్థానిక ప్రజా ప్రతినిదులు, వైకాపా నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామం అభివృద్ధికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని చెప్పడంతో రోడ్డు నిర్మాణానికి అడ్డు తొలగింది. ఎన్నో దశాబ్దాలుగా రోడ్లు లేక ఇబ్బందులు పడిన తమకు సిమెంటు రోడ్డు వేయడంపై గ్రామస్థులు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ముర్రేవాండ్లపల్లె వైకాపా నాయకుడు రఘు ఆధ్వర్యంలో పనులు జరిగాయి.

## ఉర్దూ సాహిత్యంపై మక్కువ పెంచుకోవాలి

### రా ష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

వాల్మీకిపురం, జులై 31 ప్రభాతవార్త:



విద్యార్థి దశ నుంచే ఉర్దూ సాహిత్యం పై మక్కువ పెంచుకోవాలని రాష్ట్ర ఉర్దూ సాహిత్యంపై మక్కువ పెంచుకోవాలని రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. ప్రసిద్ధ అంతర్జాతీయ ఉర్దూ కవి రచయిత మహమ్మద్ షాహిద్ సారధ్యంలో ప్రారంభించిన అఫ్సానా నుమా ఉర్దూ కథానిక తొలి ద్వైమాసిక పత్రికను సోమవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మాతబాషపై పట్టు సాధించేందుకు కథలు సాహితీ పుస్తకాలను విద్యా ర్థులు చదవాలని, దీనివలన ఇతర పాఠ్యాంశాలను సులభతరంగా అవగా హన చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఉర్దూ బాష అభివద్ధికి రాష్టంలోని వైసీపీ ప్రభుత్వ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నారని ఇందులో భాగంగానే రాష్టంలో ఉర్దూను ద్వితీయ అధికార బాషగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ మాధ్యమంలో అభ్యసించే విద్యార్థులకు కూడా మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రపంచంలోని పలు దేశాల్లో ఉర్దూ అధికార బాషగా ఉందన్నారు. అఫ్సానా నుమా ఉర్దూ కథానిక ప్రత్యేక సంపాదకులైన ప్రసిద్ధ కవి మహమ్మద్ షాహిద్ ఉర్దూ భాషాభివద్ధికి విశేష సేవలు అందిస్తున్నారని, వసీలా ఉర్దూ టీవీ న్యూస్ ఛానల్‌ను కూడా నిర్వహి స్తున్నట్లు వివరించారు. ఉర్దూ భాషాభిమానులు ఉర్దూ పత్రికలు, పుస్తకాలను పాఠశాలలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అలీఖాన్, కరీముల్లా, గుల్జార్ అహ్మద్, రోషన్

## పట్టణ వ్యాపారస్తుల సూచనల కొరకు సమావేశం

పీలేరు, జూలై 31 ప్రభాతవార్త:

స్థానిక డిపో మేనేజరు బండ్లకుమార్ ఆద్వర్యలో ఎపీయస్‌ఆర్టీసీ, పీటీడీ పరిధిలో గల ఖాళీ స్థలంలో మీకు నచ్చిన వ్యాపారం చేసుకొనుటకు బీఓటీ స్టాల్స్, ఖాళీ జాగాలలో 15 సంవత్సరాల వ్యాపారం చేసుకొనుటకు మీరు నిర్మించుకొను వ్యాపారం చేసుకొనుటకు వ్యాపారస్తుల అమూల్యమైన సలహాలు సూచనలు స్వీకరించుటకు ఆగస్టు 01వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 4గంటలకు వ్యాపారస్తులకు అవగాహన సదస్సును రీజినల్ మేనేజరు అన్నమయ్య జిల్లా ప్రజా రవాణా అధికారి రాము ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చయడమైనది. కార్యక్రమంలో వ్యాపార ఔత్సాహికులు పాలొ ్గని వ్యాపారస్తులు అన్ని రకముల అనుమతి పొందిన చట్టబద్ధమైన వ్యాపారం చేసుకునే అవకాశం కలదు, వ్యాపార అభివద్ధికి తగు సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా కోరుచున్నారు.

## నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా నీరజ రెడ్డి

పీలేరు, జూలై 31 ప్రభాతవార్త:



నియోజకవర్గంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంటు సొసైటీ పీలేరు నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా నీరజరెడ్డి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు యర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి నాపై నమ్మకంతో నాకు సోమవారం ఈపదవిని ఇచ్చినందుకు కతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంటు సొసైటీలో అందరిని కలుపుకుని ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై క్రమ శిక్షణతో ముందుకు వెళ్లి రెడ్డి జాతి సమస్యల పట్ల అవగాహన పెంచుకుని రెడ్డి జాతి ఐక్యత కోసం అభివద్ధి కోసం అన్ని విధాల చేయూత నిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కషిచేసి రెడ్డి కమ్యూనిటీ అభివద్ధికి బలోపేతం చేయగలనని ఆశిస్తున్నాను.

## కడప ఉక్కు పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం వైఖరి సరికాదు : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కడప ఉక్కుపై వైఖరిని ఖండి స్తూ సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాలో సీపీఎం అనుబంధ సంఘాలలో భాగంగా స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎనిరసన చేసి ఇన్‌ఛార్జి ఏవో నిజాముద్దీన్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. ఉక్కు పరి శ్రమ ఏర్పాటు చేయడం వలన లక్షల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. తక్ష ణమే కేంద్రం పై అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకులు ఉక్కుపై మాట్లాడా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, రాజు, అబ్రహాం, నరేంద్ర, నాగన్న, మన్సూర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, పుష్ప రాజ్, సురేంద్ర, సుభహాన్ పాల్గొన్నారు.

## ఐటిఐకి స్థలం కేటాయింపులో నిర్లక్ష్యమేల : డీవైఎఫ్ఐ

జమ్మలమడుగు, జులై 31, ప్రభాతవార్త:



మైలవరం మండలంలో ప్రభుత్వ ఐటీఐ కాలేజీకి స్థలం కేటాయించి కాలేజీ నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక తహీల్దారు, ఆర్డీవోలకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మైలవరం మండలానికి ప్రభుత్వ ఐటీఐ కాలేజీ 2015లో అప్పటి ప్రభుత్వం కేటాయించిందన్నారు. కానీ కాలేజీకి ఇప్పటి వరకు కాలేజీ నిర్మాణానికి స్థలం, కాలేజీ నిర్మాణం ఏర్పాటు కాలేదన్నారు. మైలవరం ప్రభుత్వ ఐటీఐ కాలేజీ నుంచి జమ్మల మడుగులో ప్రభుత్వ ఐటీఐ కాలేజీలు 2 నడుస్తున్నాయన్నారు. రెండు ఒకే చోట ఉండడంతో విద్యార్థులకు సరిపడా కాలేజీ రూములు, ప్రాక్టికల్స్‌కు సరిపడా గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా మన ప్రాంతానికి ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే ఐటీఐ విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఐటీఐ కాలేజీకి స్థలం కేటాయించి తక్షణం కాలేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడాలని కోరుతున్నామన్నారు.

## డీబీసీడబ్ల్యూవో చర్యలు చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్, జులై 31, ప్రభాతవార్త:

డీబీసీడబ్ల్యూఓ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి మృతి చెందాడని డీబీసీడబ్ల్యూఓ బ్రహ్మయ్యను వెంటనే ఇన్‌ఛార్జిగా తొలగిం చాలని ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నె లూరు శంకర్ జిల్లా కలెక్టరును డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.ఎన్.పల్లె మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతున్న చరణ్ అనే విద్యార్థి విరోచ నాలు, వాంతులు చేసుకొని అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. హాస్టల్లో వర్కర్స్ కొత కారణం ప్రతి హాస్టల్లో ఒక కుక్క, ఒక నైట్ వాచ్‌మెన్, ఒక కమాటి ఇలా ముగ్గురు వర్కర్స్ ఉండాల్సి ఉంది. కానీ ఈ హాస్టల్లో ఒక వర్కర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. డీబీఓడబ్ల్యూఓ బ్రహ్మయ్య నిర్లక్ష్యంగా వ్యవహరించారని తద్వారా ఇప్పుడు ఒక నిండు ప్రాణం బలి అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సొహైల్, జిల్లా సహాయ కార్యదర్శి శివప్రసాద్, నగర నాయకులు రాఘవ, సమద్, షాబాద్ పాల్గొన్నారు.

## రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలి



కడప ఎడ్యుకేషన్, జులై 31, ప్రభాతవార్త:

బాలాజీనగర్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలంటూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల హాస్టల్ ఎదుట విద్యార్థులు కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబయ్య మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు అవుతున్నప్పటికీ కళాశాల వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్ లేకపోవడం వలన విద్యార్థులకు అందే మెనూ సక్రమంగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల నుంచి మాకు వార్డెన్‌ను నియమించమని అధికారులకు విద్యార్థులు మొరపెట్టుకున్నా అధికారుల్లో స్పందన లేదని వాపోయారు. ఇప్పటికైనా రెగ్యులర్ వవార్డెన్‌ను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థులను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నేడు దివ్యాంగులకు యంత్రాల పంపిణీ

రాయచోటి జులై 31, ప్రభాతవార్త

ఆగస్టు 1న మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో రాయచోటి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిల్స్, మోటార్ వాహనాలు, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ, రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీశ్ పి.ఎస్, రాయచోటి శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్దిదారు లకు ఉచితంగా ట్రై సైకిల్స్, మోటార్ వాహనాలు, వినికిడి యంత్రాలను అందజేస్తారన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎవరైనా వినికిడి సరిగా లేనివారు, వికలాం గులై పూర్తిగా నడవలేని అర్హులెవరైన ఇంకను ఉంటే వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, డాక్టర్ సర్టిఫికేట్ సంబంధిత ధ్రువీకరణ పత్రం తీసుకొని వస్తే వారికి కూడా ఉచితంగా వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ ను పంపిణీ చేయడం జరుగుతుందని రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## దళిత, గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

### మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, జులై 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని దళిత, గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంతో పాటు కుక్క రాజుపల్లి దళితవాడలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు ఎంపీడీవో సురేంద్ర నాథ్, తహసీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భం గా తంబళ్లపల్లె మండలంలోని దళితవాడలు, గిరిజన తండాలలో గల సమస్య లపై దళిత గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పలు వాడల్లో నేటికీ స్మశాటన వాటికలు లేవని మౌలిక సదుపాయాల కల్పనకు దూరంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖంగా దళిత గిరిజన గ్రామాల్లో స్వచ్ఛ తాగునీరు, సీసీ రోడ్లు, మురికినీటి కాలువలు, విద్యుత్తు సౌకర్యాలతో పాటు డప్పు కళాకారులకు పెన్షన్లు, ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో భంగా సబ్సిడీ రుణాలు, పక్కా గృహాలు అవసరమని మొరపెట్టుకున్నారు. సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేస్తామని నారాయణరెడ్డితో పాటు అధికారులు హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఎంఈవో త్యాగరాజు, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, వీఆర్వోలు శ్రీరాములు, రమణ, కార్యదర్శి రమణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటప్ప, మాజీ సర్పంచ్ శ్రీరాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహన చోదకులు నిబంధనలు పాటించండి

### ఎస్పై లోకేష్‌రెడ్డి

తంబళ్లపల్లె, జులై 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని వాహన చోదకులు రికార్డులు సక్రమంగా ఉంచుకొని నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్పై లోకేష్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె, ములకలచెరువు ప్రధాన రహదారిలో వాహన తనిఖీ ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రికార్డులు లేని వాహనాలు ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్ణాటక మద్యం, నాటు సారా తయారీతో పాటు అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా ఉపేక్షించేది లేదన్నారు. తనిఖీలో ఏఎస్సై రెడ్డప్ప నాయక్, హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర పాల్గొన్నారు.

## 100పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తీసుకు రావాలి

### అభివృద్ధి పనుల పరిశీలనలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి జులై 31, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి తలమానికంగా నిలిచే వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలను నెలరోజులలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం సాయంత్రం రాయచోటి ఏరియా ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న వందపడకల ఆసుపత్రి భవనాలను, డయాలసిస్ కేంద్రాన్ని, మున్సిపల్ సభా భవనం నిర్మాణాలను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి పరిశీలించారు. తుదిదశలో ఉన్న వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. మెరుగైన వైద్యంకోసం రాయచోటి ప్రాంత ప్రజలు కడప, తిరుపతి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, వందపడకల ఆసుపత్రి పూర్తిచేస్తే అన్ని సౌకర్యాలు కలుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న సంకల్పంతో రూ. 27 కోట్లతో వందపడకల ఆసుపత్రిని నిర్మించడం జరుగుతొందన్నారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులన్నింటినీ ఆయన కలయతిరిగి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న సభా భవనాన్ని ఆయన పరిశీలించారు. పనుల నిర్మాణాలలో నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, వైద్యాధికారులు డా మహేశ్వర రాజు, డా లక్ష్మీ ప్రసాద్ రాజు, డా రెడ్డి భాస్కర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్,కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, షబ్బీర్, సుగవాసి శ్యామ్, గంగిరెడ్డి, రియాజ్, రియాజుర్ రెహమాన్, మూసా వ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు డాక్టరేట్

పుల్లంపేట, జులై 31 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంతో నివశిస్తున్న గుంటి శివయ్య డాక్టరేట్ డిగ్రీ పట్టా పొందినట్లు తెలిపారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగం ఈ డాక్టరేట్ పొందినట్లు ఆయన పేర్కొ న్నారు. ఈయన పరిశోధన అంశం ఎంహెచ్‌డి కన్వెక్టు ఫ్లో ఆఫ్ హీట్ అబ్జర్వింగ్ ఆర్ జనరేషన్ అండ్ యీథింగ్ ఫ్లూయిడ్ త్రూ ఎ ఫోరస్ మీడియం అని ఆయన తెలిపారు. డాక్టర్ కె.జయరామిరెడ్డి, కెల్ యూనివర్శిటి పర్యవేక్షణలో ఈ పరిశోధన గావించినట్లు డాక్టరేట్ పొందిన శివయ్య తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఉత్వర్వులు పొందినట్లు పేర్కొన్నారు.

## మణిపూర్ దుర్ఘటన పునరావృతం కాకూడదు

### రైల్వేకోడూరు క్రైస్తవులు శాంతియుత ర్యాలీ

రైల్వేకోడూరు రూరల్, జులై 31 ప్రభాతవార్త



మణిపూర్‌లో ఇటీవల జరిగిన మహిళపై అర్ధనగ్న ప్రదర్శనను నిరసిస్తూ రైల్వేకోడూరుకు చెందిన క్రైస్తవులు శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టోల్‌గేట్ నుండి బైపాస్‌రోడ్డు వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 30 క్రైస్తవ సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బర్నబాస్ మార్క్ యేసన్న, జాషువా, విజయ్‌కుమార్, ఫిలదెల్పియా, రమేష్, అనిల్‌కుమార్, అహరోన్, లూథరన్ సంఘ సభ్యులు పాలెం భాను, భాస్కర్, వేదుక రత్నం, టి.విజయ్ కుమార్, వేదుక సంతోష్, విక్టర్, లూక, లూథర్, పి.రమేష్, డానియేల్, చిరంజీవి, శ్యాముల్, డానియల్, జోయల్ తదితరులు ర్యాలీలో పాల్గొని దైవ సంకీర్తనలతో ర్యాలీని నిర్వహించారు. అనం తరం చిట్వేలి బైపాస్ రోడ్డు నందు భారీ రౌండ్‌టేబుల్ ప్రార్థనలను నిర్వహిం చారు. ముఖ్యంగా మణిపూర్‌లో అసాంఘిక, అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా ప్రభుత్వాలు కట్టడి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని 30 సంఘాలకు పైగా క్రైస్తవులు పాల్గొని ర్యాలీని నిర్వహించారు. ప్రతిఒక్కరు శాంతియుతంగా ఈ ర్యాలీలో పాల్గొనడం ఆదర్శవంతమని పట్టణ వాసులు అభినందనలు వెలిబుచ్చారు.

## అమరుడు అరుళయ్య

కడప వైద్యవిభాగం, జులై 31, ప్రభాతవార్త:



ఈ లోకంలో పుట్టిన వారికి ఒక రోజు మరణం ద్వారా లోకానికి దూరం కావాల్సిందే అయితే తన జీవితంలో ఇతరుల ప్రయోజనాల కోసం వారి అభివృద్ధి కోసం ఎదుటి వారి సుఖ సంతోషాలతో ఉండాలని అహర్నిశలు వారి కోసం జీవించిన మహనీయుడు అరుళయ్య అని ఆయన అమరుడేనని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్ పేర్కొన్నారు. అరుళయ్య 20వ వర్ధంతి సందర్భంగా మరియాపురం జూనియర్ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

రాయచోటి, జూలై 31 ప్రభాతవార్త :



న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు రాయచోటి పట్టణంలోని న్యాయవాదులు కోర్టు ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులు తమ వృత్తిలో భాగంగా కక్షదారుల తరఫున వాదించే వారే తప్ప వ్యక్తిగతంగా ఎవరికి వ్యతిరేకం కాదన్నారు భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజలకు న్యాయం జరగాలని చేసే ప్రయత్నంలో న్యాయవాదులు దాడులకు గురవుతున్నారని దీన్ని ప్రజలు, ప్రజా సంఘాలు గుర్తుంచుకొని న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించి న్యాయవాదులకు మద్దతు తెలియాలన్నారు.

## కడప-బెంగుళూరు రైల్వేలైన్ రూట్‌మ్యాప్ మార్చడం దారుణం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య

రాయచోటి, జూలై 31 ప్రభాతవార్త



కడప బెంగళూరు రైల్వే లైన్ రూట్ మ్యాప్ మార్చడం దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య అన్నారు రాయచోటి పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 12 సంవత్సరాల కిందట కడప రాయచోటి మీదుగా బెంగళూరు రైల్వే లైను ప్రారంభిస్తారని ప్రకటించారు. కానీ ప్రస్తుతం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే కడప బెంగళూరు రైల్వే లైను రూట్ మ్యాప్ మార్చి పులివెందుల బత్తలపల్లె మీదుగా బెంగళూరుకు తీసుకు వెళ్లేందుకు ఎంపీ మిధున్ రెడ్డి పార్లమెంటులో లెటర్ ఇవ్వడం చాలా దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య పేర్కొన్నారు. పరిశ్రమలు మూతపడినా ఈ ప్రాంత నాయకులు ఏ ఒక్కరూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నిలదీయకపోవడం చాలా దారుణం అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి ఏ ఒక్క నాయకునికి అవసరం లేదని గనులు, ఎర్రచందనం, ఇసుక అక్రమంగా తరలించి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం సిపిఐ చేస్తున్న పోరాటంలో ప్రజలు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆదాయమే లక్ష్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారు..?

పెద్దమండ్యం జూలై 31 ప్రభాతవార్త



మండలంలో ప్రజాప్రతినిధులు ఆదాయమేలక్ష్యంగా పనులు నిర్వహిస్తు న్నారని ఆరోపణలు వస్తూన్నాయి. హౌసింగ్ లో చాలా అక్రమాలు జరుగుతున్నాయని పాతవాటికి బిల్లులు,ఇతరులుకట్టిన ఇండ్లవద్దపోటోలుతీసి బిల్లులుపెట్టి అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలుగుసగుస లాడుతున్నారు. ప్రజా ప్రతిధుల బందు వర్గానికి, వారికికావల్సినవారికి అధిక సంఖ్యలో ఇండ్లను మంజూరు చేయడం జరిగిందటున్నారు. 70శాతం ఇండ్లు ఉన్నవారికే ఇండ్లు మంజూరు కావడం ప్రజా ప్రతినిధుల పనితీరుకు నిదర్శనం.10వేలు తీసుకుంటూ పాతింటికి బిల్లులు పెట్టిస్తున్నట్లు సమాచారం.దీంతో అర్హులకన్నా అనర్హులకే పెద్దపీట వేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైనవారు ఇంటికోసం అధికారుల చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణలు చేస్తున్నా పరిష్కారం కావడంలేదని దీనిపైఉన్నతాది కారులు దృష్టిపెట్టి అర్హులకున్యాయంచేయాలని కోరుతున్నారు.

## స్పందన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ గిరీష పిఎస్



రాయచోటి, జూలై 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్ర మం ద్వారా స్వీకరించిన అర్జీల ను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ గిరీష హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగన న్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జేసి ఫర్మాన్ అహ్మద్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కా ర్యక్రమంలో అందిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ అర్జీలను సత్వరం పరిష్కరించాల న్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిన సర్వీస్ రిక్వెస్ట్ లకు టోకెన్ జనరేట్ చేసి ఇంకనూ పరిష్కరించని వాటిని వెంటనే పరిష్కరించాలని ఈ మేరకు జిల్లా అధికారులు ఆయా ఎంపీడీఓలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

## మాజీ సైనికులు సమస్యలను పరిష్కరిస్తాం

### ఓఐసి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్‌కుమార్ తప్తా

కడప, జూలై 31 ప్రభాతవార్త :



మాజీ సైనికులు క్యాంటిన్ నందు అన్ని రకముల గ్రాసరీ, ఇతర వస్తువులు అందుబాటులో ఉంచాలని మాజీ సైనికుల కార్డుదారులందరికి షెడ్డు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, అలాగే కార్డుదారులకు వరుస క్రమంలో సరుకులు ఇస్తూ ఎన్సిపి, యూ ఆర్మీ క్యాంటిన్, ఓఐసి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్‌కుమార్ తప్తాకు ఆర్మ్డు ఫోర్సెస్ వెటరన్ సొసైటి అధ్యక్షులు పిలిప్స్, అసోసియేషన్ సభ్యులు కలసి వినతి పత్రం సమర్పించారు. కల్నల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

## అమర గాయకుడు మహ్మద్ రఫీకి నివాళి..

కడప వైద్యవిభాగం, జులై 31, ప్రభాతవార్త:



రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర గాయకుడు స్వర్గీయ మహమ్మద్ రఫీ వర్ధంతి కార్యక్రమం ప్రముఖ గాయకుడు బాషా ఆర్ట్స్ వారి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జానుమద్ది హనుమశాస్త్రి, మేనేజింగ్ ట్రస్టీ జానుమద్ది విజయ భాస్కర్, రఫీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హిందీ చలనచిత్ర సీమలో ఎన్నో ఉత్తమమైన గీతాలు పాడిన మహమ్మద్ రఫీ తెలుగు సినీ రంగంలో కూడా ఎన్నో మధురమైన గీతాలను పాడిన ఉత్తమ గాయకుడు రఫీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల్ కరీముల్లా, నగర ప్రముఖులు శ్రీలత శివకుమార్, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే రాష్ట్రాభివృద్ధి



వేంపల్లె, జూలై 31, ప్రభాతవార్త ః

కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే ఏపీ అభివృద్ధి చెందుతోందని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం బీజేపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాగిశెట్టి సునీల్‌కుమార్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, నాడు-నేడు నిధులు ఇలా అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, గాలి హరిప్రసాద్, సుష్మా, చంద్రమోహన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలి హరిప్రసాద్, సుష్మా, దంపెట్ల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలనిజిల్లా అధికారులను వేడుకున్న వృద్దురాలు

కడప కార్పొరేషన్, జులై 31, ప్రభాతవార్త:



వృద్దురాలు అనే కనికరం లేకుండా నాకు సంబంధించిన స్థలం పక్కనే ఉన్న 8 సెంట్ల ఖాళీ జాగాను కొనుగోలు చేసి అదనంగా నా స్థలంలోని 3 సెంట్లను ఆక్రమణ చేసుకొని ఏకంగా 11 సెంట్లను రిజిరస్టేషన్ చేసుకున్న ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలని కడప అంగడివీధి కృష్ణప్ప నగర్‌కు చెందిన అన్నయ్య గారి సంపత్ కుమారి అనే వృదుదరాలు జిల్లా అధికారులను వేడుకున్నారు. సోమవారం కడపలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ 1978లో నాగరాజుపేట హరిటవర్స్ సమీపంలో సర్వే నెంబరు 52/3 స్థలం తన పేరుతో ఉందన్నారు. మా స్థలానికి పక్కనే గల ఖాళీ జాగా 8 సెంట్ల స్థలాన్ని కడపకు చెందిన షుగర్ వ్యాధి నిపుణులు కొనుగోలు చేశారని తెలిపారు. కొన్న స్థలానికి అదనంగా నా స్థలంలోని 3 సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకొని 11 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ఇందుకు రిజిస్టర్, పోలీస్, రెవెన్యూ అధికారులు అండదండలు అందించారని ఆరోపించారు. ఇందులో భవన నిర్మాణం చేయాలనే ఆలోచనలో వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో పాటుగా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో కూడా నాకు జరిగిన అన్యాయంపై తెలిపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా తగు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

## మోడీ తొమ్మిదేళ్ల పాలన అమోఘం

మాచనూరు సుబ్బరాయుడు



ఖాజీపేట జులై 31, ప్రభాతవార్త

నరేంద్రమోడీ ప్రజారంజకమైన పరిపాలనని అందిస్తూ దేశాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నాడని మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ మార్చిన సుబ్బరాయుడు కొనియాడారు. సోమవారం ఖాజీపేట మండలంలోని కోటం గురువాయపల్లె, పుల్లూరు ఎస్టీ, ఎస్సి కాలనీలనందు నరేంద్ర మోడీ జీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన ఉద్దేశించి బిజెపి తరఫున ఇంటింటి ప్రచారంలో బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడుతో కలసి బీజేపి జిల్లా కార్యదర్శి ఎన్ లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం గురించి వివరిస్తూ మోడీ ప్రధానిగా ప్రజలకు ఎనలేని సేవలను అందిస్తున్నారని అదే సమయంలో దేశాన్ని ప్రతి రంగంలోనూ బలోపేతం చేసి ప్రపంచంలో దేశాన్ని మొదటిస్తానంలో ఉంచటంలో సఫలీకృతులయ్యారని మాచనూరు సుబ్బరాయుడు అన్నారు. మోడీజీ ఇచ్చిన పంచాయతీ నిధులను ముఖ్యమంత్రి పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ఎన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని అభివృద్ధికి ప్రధాని ఎంత సహకరిస్తున్న చేతకాని ముఖ్యమంత్రి వలన అభివృద్ధి కుంటుపడుతోందని ప్రధాని ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని బ్రష్టు పట్టిస్తున్నాడని రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి లింగమయ్య, కిషోర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## పండ్ల తోటల ప్లాంటేషన్ త్వరగా పూర్తి చేయాలి

ఏపీడీ రెడ్డప్పనాయుడు



రామాపురం జులై 31, ప్రభాతవార్త

మామిడి మొక్కల ప్లాంటేషన్ ను త్వరగా పూర్తి చేయాలని ఏపిడి రెడ్డప్ప నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభ భవనంలో ఉపాధి సిబ్బం ది హౌసింగ్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరానికి సంబంధించి మండల వ్యాప్తంగా 66 మంది రైతులకు సంబంధించి 262 ఎకరాలలో మామిడి మొక్కలు నాటుతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇంకా 70 ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉందని అన్నారు. మామిడి మొక్కలు నాటుకున్న లబ్ధిదారులకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం ఉచితంగా ఎరువులు కలుపుకు దున్న డానికి అంతర పంటలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు. మామిడి తోటల్లో అంతర పంటలుగా రైతులు వివిధ పంటలు సాగు చేయా లన్నారు. చెట్లను కాపాడే రైతులకు చెట్టుకు రూ 5- 15 రూపాయల చొప్పు న మూడు సంవత్సరాల పాటు అమౌంట్ రైతు ఖాతాలో జమ చేయడం జరుగు తుందన్నారు. రైతులు త్వరగా బ్యాంకుల్లో అకౌంట్ చేసుకొని ఉపాధి కార్యాలయానికి అందించాలన్నారు. 90 రోజులు పని దినాలకు సంబంధించి రూ లక్ష 20 వేలు పని దినాలకు సంబంధించి పనులు జరిగాయని. మిగిలినవి కూడా త్వరగా కూలీలకు పనులు కల్పిస్తామని ఉపాధి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీవో సురేంద్ర నాథ్ రెడ్డి ఈసీ శ్రీకాంత్ రెడ్డి టీఏలు ఎఫ్ఏలు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

– మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి



బద్వేలు అర్బన్, జూలై 31 ప్రభాతవార్త :

ఆగష్టు 1వ తారీఖు మంగళవారం ఉదయం 7 గంటల నుండి ఆర్డీవో ఆకుల వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి మరియు తహసీల్దారు ఆధ్వర్యంలో క్లీన్ బద్వేల్, గ్రీన్ బద్వేల్, నో ప్లాస్టిక్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ క్లీన్ బద్వేల్, గ్రీన్ బద్వేల్, నో ప్లాస్టిక్ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ఆర్డీవో కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, ఆర్డీవోతో పాటు పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజర వుతున్నారని, అలాగే వ్యాపారస్తులు, అధికారులు, పాఠశాలలు, కళాశాలల సిబ్బంది, యువకులతో పాటు పలువురు పాల్గొని జరగబోవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## లయన్స్‌క్లబ్ ద్వారా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త

రాజంపేట లయన్స్‌క్లబ్ ద్వారా సోమవారం మండలంలోని శంకరాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనిగిలపాటి చంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బరు, పలకలు, బిస్కెట్‌లు తదితర వస్తువులను ఎంఇఒ సుబ్బరాయుడు అందజేశారు. లయన్స్‌క్లబ్ ద్వారా పలు పాఠశాలలకు విద్యాసామగ్రి పంపిణీ చేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరి నరసింహరాజు, టి.లక్ష్మీనారాయణ, ఎస్.అబ్దుల్లా, వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన భారత ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ

కడప వైద్యవిభాగం, జులై 31, ప్రభాతవార్త:



మణిపూర్ గిరిజన తెగలపై మైథియూల కులాధిపత్యం పోరులో అమాయక గిరిజన ప్రజలు దారుణంగా హింసకు గురి చేస్తూ మహిళలను నగ్నంగా హింసిస్తూ అతి కిరాతకంగా హత్య చేయడం హేయమైన చర్య అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిది, షెడ్యూలు కులాల యునైటెడ్ ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ దళిత నాయకుడు ఆమూరి బాలదాసు తీవ్రంగా విమర్శించారు. కడపలోని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రెహమాన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి మంది మైథియు తెగల తీవ్రాదులు ఏకే 47 మారణాయుధాలతో మణిపూర్‌లో విధ్వంసం సృష్టించి క్రైస్తవులను దారుణంగా చంపడం హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనపై మోదీ మైనం వహించడం మతకలహాలకు ఆద్యం పోసిన ప్రధానిగా చరిత్రలో నిలిచి పోయారన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ నగర అధ్యక్షుడు వరప్రసాద్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదాత ఖాసీంఖాన్‌కు సత్కారం

కడప వైద్య విభాగం, జులై 31, ప్రభాతవార్త:



కడప నగరం రవీంద్రనగర్‌కు చెందిన యువత చదువుకోవడానికి ప్రతి సంవత్సరం తమ వంతుగా ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చిన ఖాసీంఖాన్ ఎంతో అభినందనీయుడని జనం కోసం, రాయల్ కరీం సేవా సమితి అధినేతలు పఠాన్ ఖాదర్‌బాషా, అబ్దుల్ రాయల్ కరీముల్లాలు అన్నారు. కుల మతాలకు అతీతంగా తమ వంతుగా సహాయ సహకారాలందిస్తున్న విద్యాదాత ఖాసీంఖాన్‌ను ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం యువత చదువుకోవడానికి తమ వంతుగా రూ.20వేలు అందిస్తూ వారికి అండగా ఉంటామని చెప్పడం ఎంతో విశేషమని వారు కొనియాడారు.

## పారిపోయిన బాలుని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసు

రాయచోటి టౌన్, జులై 31, ప్రభాతవార్త



రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన సాయి సోహిత్ నాయక్(14) సోమవారం ఉదయం ఇంటి నుండి పారిపోవడంతో పరిసర ప్రాంతాలు ఎతికిన కనిపించక పోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశీలించగా కంచాలమ్మ గండి చెరువు గట్టుపై ఉన్న బాలుని పట్టుకుని వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు ఇటీవల పిల్లలపై పాఠశాలల్లో చదువు పట్ల మార్కుల పట్ల భారీగా ఒత్తిడి పెంచడం ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లల మీద ఒత్తిడి పెంచడం దీంతో పిల్లలు రకరకాలుగా పారిపోవడం ఇబ్బందులు పడడం జరుగుతున్నట్లు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## కిడ్నీ బాధితునికి రూ.50వేలు ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



ప్రొద్దుటూరు జులై 31, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం సోముల వారిపల్లె పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్‌కు చెందిన బెజవాడ శీను మాజీ ఎంపిటిసి అమ్మని దంపతుల కుమారుడు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడని తెలుసుకొని అతని వైద్య ఖర్చులకు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం ఇడ్లీతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం అనంతరం అతని తల్లి అమ్మని చేతికి 50వేల రూపాయలు అందించారు. తమ కుమారుడి ఆరోగ్య సమస్య తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ జెబీఉల్లా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దస్తగిరి పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో బీసీలకు రక్షణ కరువు

ప్రభుత్వంపై మండిపడ్డ టిడిపి నేతలు



రాయచోటి, జూలై 31 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలకు రక్షణ కరువైందని తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు మాజీ జెడ్పిటిసి సభ్యులు నరసారెడ్డి రాంప్రసాద్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం మాజీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి ఆరోపించారు రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు లోని శివ ప్రసాద్ నాయుడు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ వాక్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీలకు రక్షణ కరువైందని బీసీల హత్యలన్ని ప్రభుత్వ హత్యలు గానే పరిగణించాలి,వైసిపి నాయకులు బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీలకు జరుగుతున్న అన్యాయంపైన మరియు బీసీలపై జరుగుతున్న దాడులను ఏమాత్రం ప్రశ్నించడం లేదని ఆరోపించారు. వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా27.07.2023 తేదీన నారా లోకేష్ నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి వచ్చిన బీసీలందరినీ పెయిడ్ ఆర్టిస్టులు అనడం చాలా బాధాకరం అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని పిలిపించి ఆ కుటుంబానికి అండగా ఉంటామనడం. దీనిని జీర్ణించుకోలేని వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ నాయకులను ఒక్కటే ఒకటి ప్రశ్నిస్తున్నాము, హత్య జరిగి ఇన్ని రోజులు అవుతున్న ఆ కుటుంబానికి అండగా నిలవకపోగా, హత్య చేసిన వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా, అమర్నాథ్ గౌడ్ ది ఆత్మహత్య అని చిత్రీకరించడం చాలా దారుణం అన్నారు విలేకరుల సమావేశంలో, రాష్ట్ర ఐటీడీపీ కోఆర్డినేటర్ గురిగింజ కుంట నాగేంద్ర నాయుడు, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లగూర రామాంజులు, సర్పంచ్ వాసు, మాజీ సర్పంచ్ జిలాన్ భాష, ఎండపల్లి వేణుగోపాల్ రెడ్డి, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి, ... సుబ్బారెడ్డి, హాజీవలి, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ద్రోహి చంద్రబాబు



పులివెందుల, జూలై 31, ప్రభాతవార్త ః

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి అని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు రసూల్‌సాహెబ్ ధ్వజమెత్తారు. పులివెందులలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబుకు, ఆయన తనయుడు నారా లోకేష్‌కు సీమ ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాయలసీమలో కరువును పారద్రోలిన ఘనత వైఎస్ కుటుంబానికే దక్కుతుందన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీని 44వేల క్యూసెక్కులకు పెంచితే, ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 80వేల క్యూసెక్కుల వరకు పెంచుతూ జీవో ఇచ్చారన్నారు. రాయలసీమ వెనుకబాటుకు చంద్రబాబునాయుడే కారణం అన్నారు.కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు నూరుల్లా, వైకాపా నాయకులు రామసుబ్బారెడ్డి, రామమునిరెడ్డి, గంగరాజు, పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలను పంపిణీ చేస్తాం



పుల్లంపేట, జులై 31 ప్రభాతవార్త

మండలంలో అనంతసముద్రం, వత్తలూరు గ్రామ పంచాయతిల్లో అసైన్‌మెంట్ కమిటి సమావేశం నిర్వహించి లబ్ద్దిదారుల ఎంపిక పూర్తయ్యిందని, వారికి త్వరలో పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని రైల్వేకోడూరు శాసనసభ్యలు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని ప్రసంగిస్తూ జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో బాగా జరిగిందని, నియోజకవర్గంలో కూడా జగనన్న సురక్ష ఎంతో వైభవంగా నిర్వహించారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సుఖశాంతులతో ఆర్థిక ఇబ్బందులు లేకుండా పలు స్కీములు ద్వారా లబ్ది పొందుతున్నారని వివరించారు. ఎంపిపి బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపనిని చేసుకొనిపోతున్నారని అన్నారు. మండల సమావేశంలో స్టేజి మీదకు ఆహ్వానితులను పిలిచే సమయంలో పంచాయతిరాజ్ చట్టాన్ని అనుసరించి పిలవాలని ఆయన ఎంపిడిఒకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని ఆయన కొంత గట్టిగా ఎంపిడిఒకు చెప్పడం జరిగింది. ఇంకా పలు విషయాలపై ఆయన సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరటిలో సిగటోకా తెగులును వెంటనే గుర్తించాలి

ఉద్యానవనశాఖ అధికారి సురేష్



రాజంపేట అర్బన్, జులై 31 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన అరటి పంటకు జులై నుంచి నవంబరు వరకు సిగటోగా ఆకుమచ్చ తెగులు సోకుతుందని, వెంటనే గుర్తించి సస్యరక్షణ చర్యలు తీసుకోవటం ద్వారా పంటలు కాపాడుకోవచ్చునన్నారు. సోమవారం ఆకేపాడు, హస్తవరం ప్రాంతాల్లో ఆకుమచ్చ తెగులు సోకిన సిగటోక అరటి తోటలను పరిశీలించారు. అనంతరం రైతులకు తెగులు నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యానవన అధికారి సురేష్‌బాబు నిర్వహించారు. నాణ్యమైన టిష్యూకల్చర్ అరటి పిలకలను రైతులు ఎంపిక చేసుకోవాలన్నారు. శారవంతమైన నేలల్లో డ్రిప్ పద్ధతిలో 3వ వారం నుండి 25వ వారం వరకు ప్రతివారం ప్రతిమొక్కకు 10 గ్రాముల యూరియా, 7 గ్రాముల పొటాష్ ఇవ్వాలన్నారు. గెల వచ్చిన తర్వాత 33వ వారం నుంచి 36వ వారం వరకు ప్రతి మొక్కకు 13 గ్రాముల యూరియా, 10 గ్రాముల పొటాష్ డ్రిప్ పద్ధతిలో అందించాలన్నారు. ఆకుమచ్చ తెగులు సోకినట్లయితే 5 గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హస్తవరం సర్పంచ్ మహేంద్రారెడ్డి, విహెచ్‌ఎలు రామ్మోహన్ రాజు, శివప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనం బాగుండాలంటే జగన్ను సాగనంపాలి

రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ రమేష్‌కుమార్ రెడ్డి



గాలివీడు, జూలై 31 ప్రభాతవార్త :

జనం బాగుండాలంటే జగన్ ను త్వరలో జరిగే ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని తద్వారా తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని అరవీడు పంచాయతీలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ, ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఒక ఛాన్స్ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పి జగన్ ఎన్నికలలో గెలుపొందారని ఈ నాలుగు సంవత్సరాలలో జగన్ చేసిన అరాచకం ప్రజలకు అర్థం అయిపోయిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైసీపీని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత టిడిపి హయాంలో రైతాంగానికి వారి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్షుమయ్య, మాజీ సర్పంచులు చిన్నపరెడ్డి , మహమ్మద్ రియాజ్, గీదర ఈశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు రెడ్డి ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సత్య రెడ్డి ,మాజీ వర్క్స్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, యూనిట్ ఇంచార్జ్ క్రిష్ణారెడ్డి మలసాని శివారెడ్డి ,టిడిపి నాయకులు సురేష్ బాబు, కృష్ణారెడ్డి ,నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, జక్రియ భాష, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..



లక్కిరెడ్డిపల్లె, జులై 31, ప్రభాతవార్త:

మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది మహిళలు చదువుకొని ఖాళీగా ఉన్నారని కాలయాపన ఏయకుండా స్వయం సహాయ సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆయన అన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా బ్యాంకు నుంచి రుణాలు పొందాలని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల సమైక్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంపిక చేశారు. నూతన మండల సమైక్య అధ్యక్షురాలిగా సంతోష్‌కుమారి, కార్యదర్శిగా గంగాదేవి, కోశాధికారిగా వెంకట శివమ్మ తదితరులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, సీసీలు, ఎల్సీలు, మహిలా గ్రామ సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

బద్వేలు, జులై 31 ప్రభాతవార్త



మాట్లాడుతున్న చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం జిల్లా కో-కన్వీనర్ వెంకటయ్య యాదవ్.

వీరపునాయునిపల్లె బీసీ హాస్టల్‌లో 8వ తరగతి చదువుతున్న చరణ్ అనే విద్యార్థి హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని వాంతులు, విరేచనాలతో అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని చైల్డ్ రైట్స్ ప్రొడక్షన్ ఫోరం జిల్లా కో-కన్వీనర్ గంటా వెంకటయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి హాస్టల్‌లో విద్యార్థులు తినే ఆహారం మరియు వసతులు, శుభ్రత పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిన బీసీ హాస్టల్ వార్డెన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థి మృతికి కారణమైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పేదల అభ్యున్నతే జగన్ ధ్యేయం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి

పీలేరు, జులై 31 ప్రభాతవార్తః

పేదల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం అని పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి అన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన శ్రీకష్ణదేవరాయనగర్‌లో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్ అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్న విషయాన్ని గుర్తించుకుని ఎన్నికలలో వైకాపాను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జీవి.రాకేష్‌రెడ్డి , వైస్‌ఎంపీప ఎన్‌వి.చలపతి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా విద్యార్థి విభాగ అధ్యక్షులు చక్రధర్, పంచాయతీ సభ్యులు శ్రీనాథరెడ్డి వైకాపా నాయకులు ఎస్వీఎస్ఎస్ కష్ణారెడ్డి, మాజీ సర్పంచి ఏఎస్.హుమయూన్, ఎంపీ పీఏ ఉదయ్, మహితానంద్, పెద్దోడు,భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఉషాకిరణ్ కరస్పాండెంట్ రమణారెడ్డికి విద్యారత్న పురస్కారం

వేంపల్లె, జులై 31, ప్రభాతవార్త ః



గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి విశిష్ట సేవలు అందిస్తున్న ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డికి విద్యారత్న పురస్కారం దక్కింది. ఓసీ సంఘర్షణ సమితి పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యారత్న పురస్కారానికి రమణారెడ్డిని ఎంపిక చేశారు. ఓసీ సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సదాశివారెడ్డి ఈ మేరకు సోమవారం వేంపల్లెకు వచ్చి రమణారెడ్డికి పురస్కారాన్ని అందించారు.